విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 11 డిసెంబర్ 2024 పేజీలు : 6 వేల : 2.00

## వాహనదారులు, మెకానిక్‌ల్లారా జాగ్రత్త
# బండి సైలెన్సర్లు మారిస్తే క్రిమినల్ కేసులు




వాహనంతో పాటు వచ్చే సైలెన్సర్లను నిబంధనలకు విరుద్ధంగా మార్చి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల అమరుస్తున్నారు కొందరు వాహనదారులు. చెవులకు చిల్లులు పడేలా శబ్ధం వచ్చే ఈ మోడిఫై సైలెన్సర్ల వల్ల రోజు రోజుకీ వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది.ఎయిర్ పొల్యూషన్?తో పాటు వాహనదారులు, ప్రయాణికులు ఈ సైలెన్సర్ల భారీ సౌండ్లకు అసౌకర్యానికి గురి అవుతున్నారు. ఈ మోడీఫై సైలెన్సర్ల సౌండ్ వల్ల కొందరు మరణించిన ఘటనలు కూడా ఉన్నాయి.ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా బండ్ల సెలైన్సర్లు మారుస్తున్నా వారిపై వరంగల్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. మంగళవారం (డిసెంబర్ 10) హనుమకొండలోని అథాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్?తో ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు, మెకానిక్?లకు వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు బండ్లకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేయకూడదని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు విరుద్ధంగా సైలెన్సర్లు మారిస్తే వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్?పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడాది జనవరి నుంచి వరంగల్ ట్రైసిటీలో స్పెషల్ డ్రైవ్?లు నిర్వహించి 1122 సైలెన్సర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శబ్ధకాలుష్యానికి పాల్పడేలా బైక్‌లు నడిపే వారితోపాటు... మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాళ్ల తల్లిదండ్రులపైనా చర్చలు తప్పవని హెచ్చరించారు.

# ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి విషాద ఘటన
## భార్య వేధింపులు భరించలేక భర్త ఆత్మహత్య




సాధారణంగా అబ్బాయిలు మోసం చేశారంటూ.. అమ్మాయులు పెళ్లయ్యాక ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయి. కానీ ప్రస్తుతం అమ్మాయులు మోసం చేశారని..భార్య వేధిస్తోంది అంటూ భర్త ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఈ మధ్యనే పెరుగుతున్నాయి. తాజాగా ఈ ఘటన బెంగుళూరులో జరిగింది. ఉత్రప్రదేశ్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొన్నాళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే పెళ్లైన కొత్తలో బాగానే ఉన్నా.. గత కొంత కాలంగా భార్యతో అతుల్ సుభాష్‌కు పొసగడం లేదు. ఇద్దరి మధ్య చిన్న విషయానికి గొడవలు జరగుతుండడంతో భార్య అతనిపై బెంగుళూరులోని పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టింది. తన భార్యే తనను వేధిస్తోందని చెప్పినా ఎవరు పట్టించుకోలేదు.ఈ నేపథ్యంలో ఓ వైపు భార్య వేధింపులు.. మరో వైపు కేసులు వేధింపులతో బ్రతకడమే కష్టమనుకున్నాడు అతను. తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. తన ఆవేదనను, తన భార్య, ఆమె కుటుంబం నుండి వేధింపుల ఆరోపణను సమగ్రంగా 40 పేజీల వరకు సూసైడ్ లెటర్ రాసి.సుప్రీం కోర్టుతో పాటు, ముఖ్యమైన వ్యవస్థలకు మెయిల్ పంపించి ప్రాణాలు తీసుకున్నారు. సుభాష్‌కు ఓ బాబు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే అతుల్ సుభాష్.. తన ప్రాణం కొంత మందికి అయినా కనువిప్పు కావాలనుకున్నాడో ఏమో.. భార్యతో వేధింపులు.. తాను ఎదుర్కున్న సమస్యలన్ని ఆ సూసైడ్ లెటర్‌లో రాశారు. చివరగా తనకు న్యాయం జరగాలని ప్లకార్డును పట్టుకుని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. జీవత భాగస్వాముల తప్పుల కేసుల్లో ఇరుకున్న భాదితులకు న్యాయం చేసే 'సేవ్ ఇండియా ఫ్యామిలీ ఫౌండేషన్' అనే సంస్థలో సభ్యుడిగా ఉన్నారు అతుల్. తన సూసైడ్ లెటర్‌ను ఆ సంస్థ వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. మీకు కుదురితే తన కుటుంబానికి న్యాయం చేయండి అంటూ ఆ లెటర్‌ను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## తెలంగాణలో పోడు రైతులకు శుభవార్త
# త్వరలో కీలక ఆదేశాలు జారీ




తెలంగాణ ప్రభుత్వం పోడు రైతులకు తీపికబురు చెప్పింది. పోడు రైతులు సోలార్ పవర్ పెట్టుకునేందుకు అన్ని ఏర్పాటు చేయాలని గిరిజన శాఖకు ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు త్వరలోనే ఆదేశాలు జారీ చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజావాణి ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజా ప్రభుత్వం ప్రజావాణిని కొనసాగిస్తుంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఫారెస్ట్ రైట్ యాక్ట్ ద్వారా పట్టాలు పొందిన పోడు రైతులు సాగు చేసుకోవడానికి సోలార్ ద్వారా ప్రతి వ్యవసాయం పంపు సెట్ కు కరెంటు అందించడానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పోడు రైతులు సోలార్ పవర్ పెట్టుకోవడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని గిరిజన సంక్షేమ శాఖకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు.

## గ్రూప్ -2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ సభావత్ మోతిలాల్




మంచిర్యాల జిల్లాలో ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే గ్రూప్-2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ తెలిపారు.మొత్తం 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 14 ,951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం1.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తామన్నారు.ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2,30 గంటలకు గేట్లు మూసివేస్తామన్నారు. ఈ నెల 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్- 3, మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-4 పరీక్షలు ఉంటాయని తెలిపారు.

## తాగొచ్చి వేధిస్తున్నాడని భర్తను చంపిన భార్య




మద్యం తాగొచ్చి వేధిస్తున్నాడన్న కోపంతో ఓ మహిళ తన భర్తను బండరాయితో మోది హత్య చేసింది.ఈ ఘటన వికారాబాద్ జిల్లా యాలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్థానికులు, యాలాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.యాలాల మండలం కోకట్ గ్రామ సమీపంలో గల ఇందిరమ్మ కాలనీలోని ఇంటి నంబర్ 15లో మహ్మద్ ఖాజా (31) ఆయేషా దంపతులు ఉంటున్నారు. ఖాజా పాత సామాన్ల వ్యాపారం చేస్తున్నాడు. మద్యానికి అలవాటు పడిన ఖాజా నిత్యం తాగొచ్చి భార్యను కొట్టేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి కూడా భార్య, పిల్లలను కొట్టడంతో గొడవ జరిగింది.దీంతో ఖాతా తండ్రి అబ్దుల్ నవాబ్ వచ్చి నచ్చజెప్పి వెళ్లాడు. ఖాజా సోమవారం మరోసారి ఆయేషాను కొట్టడంతో ఆగ్రహానికి గురైన ఆమె బండరాయితో కొట్టి ఖాజాను హత్య చేసింది. మృతుడి తండ్రి అబ్దుల్ నవాబ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## లోన్ యాప్ వేధింపులు..
# కొత్త పెళ్లి కొడుకు ఆత్మహత్య




లోన్ యాప్ వేధింపులు పీక్ స్టేజ్?కు చేరాయి. అత్యంత దుర్మార్గంగా వేధిస్తున్నాయి. లోన్ అంతా కట్టినా.. ఇంకా 2 వేల రూపాయలు కట్టాలంటూ వేధింపులకు గురి చేశాయి.అంతేనా.. కొత్తగా పెళ్లయిన భార్య ఫొటోలను సైతం మార్ఫింగ్ చేసి మరీ.. అందరికీ పెట్టారు. కేవలం 2 వేలు అంటే 2 వేల రూపాయల కోసం అత్యంత నీచంగా చిత్రీకరించారు లోన్ యాప్ సిబ్బంది.. ఈ అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకన్నాడు ఆ కొత్త పెళ్లి కొడుకు.కేవలం 40 రోజుల క్రితమే పెళ్లయిన ఆ యువకుడు.. లోన్ యాప్ చేసిన అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాధ ఘటన ఏపీలోని విశాఖపట్నంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. విశాఖ జిల్లా- అంగడి దిబ్బకు చెందిన నరేంద్ర(21) అనే యువకుడికి 40 రోజుల కిందే పెళ్లి జరిగింది. వ్యక్తిగత అవసరాల కోసం నరేంద్ర ఓ ప్రైవేట్ లోన్ యాప్?లో అప్పు తీసుకున్నాడు. విడతల వారీగా తిరిగి అప్పు చెల్లించాడు. అయితే, మరో కూ.2 వేలు లోన్ అమౌంట్ పెండింగ్‌లో ఉంది. దీంతో రెండు వేల కోసం లోన్ యాప్ ఏజెంట్లు నరేంద్రను వేధించారు. త్వరలోనే పెండింగ్ ఉన్న డ్యూ అమౌంట్ ను కట్టేస్తానని చెప్పిన వినకుండా లోన్ యాప్ ఏజెంట్లు బెదిరింపులకు పాల్పడ్డారు. ఇక్కడితో ఆగని లోన్ యాప్ ఏజెంట్లు మరో దారుణానికి ఒడిగట్టారు.ఈ క్రమంలోనే 2024, డిసెంబర్ 10వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని నరేంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో మృతుడు నరేంద్ర కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. లోన్ యాప్ ఏజెంట్ల ఆగడాల వల్ల తమ కుమారుడు మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## సీఐటీయూ జిల్లా నాయకులను , ఆశ వర్కర్లను,ముందస్తు అరెస్టు ఖండిస్తున్నాము



**బోయిన్పల్లి డిసెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి జయారాపు శ్రీధర్ )** మంగళవారం రోజున హైదరాబాద్లో తల పెట్టినఆశ వర్కర్ల ధర్నా పిలుపులో భాగంగాసీఐటీయూ జిల్లా నాయకుడిని గురిజలా శ్రీధర్ ను , మరియు బోయిన్పల్లి మండల ఆశా వర్కర్లనుఎమర్జెన్సీ తలపించేలా ఉదయం 4, గంటల ప్రాంతంలో నిర్బంధాన్ని తలపించే విధంగా ఇంటికి వచ్చి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ప్రజా స్వామ్య బద్దంగా ఆశ వర్కర్ల హక్కులసాధనకై , వారి సమస్యలు నెరవేర్చాలని, సిఐటియుగానిలబడ్డా నాయకులకు నిరసన తెలియ జేసే హక్కును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాస్తూ మాది ప్రజా పాలన చెప్పుకొని అధికారంలోకివచ్చి ఇప్పుడుముందస్తు అరెస్టులతో నిర్బందని తల పించేలా వ్యవహరిస్తుంది. ఆశా వర్కర్ల సమస్యలు, వారి డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి గత ప్రభుత్వ మాదిరిగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో టీ ఆర్ యస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది అని ఈ సందర్భంగా కార్మిక వర్గాల తరపున, సీఐటీయూ జిల్లా నాయకుడు గురిజ ల శ్రీధర్ ఆశ వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలనిపత్రిక ముఖంగా తెలియ జేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకుడు గురజాల శ్రీధర్, మరియు ,ఆశ వర్కర్లు చంద్రకళ, లత, అనితా, సరళ, శాంత, గంగా, కల్పన, హిమబిందు, అరుణ, పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న మల్కాజిగిరి నియోజకవ్గ పరిధిలోని వెంకటాపురం డివిజన్ కు చెందినలబ్దిదారులకు క్యాంపు కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ తో కలిసి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారుల వివరాలు:మోహన్ లాల్ కి 24,000.గంగా ముత్యాల రావు 58500.లక్ష్మి 17000.భాగ్యలక్ష్మి 47000.పవన్ కళ్యాణ్ 20000.జయమ్మ 60000.మల్ల లక్ష్మీ రెడ్డి 25500 ప్రకారంగాచెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు అనిల్ కిషోర్,పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన ఎల్కతుర్తి మండల నాయకులు



**-మాజీ మంత్రివర్యులు కేటీఆర్,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ పిలుపుమేరకు...**

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి డిసెంబర్ 10 (మన వార్త ప్రతినిధి అడ్డూర్ అనిల్ )**ఈరోజు ఎల్కతుర్తి మండలం లోని జిలుగుల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం జాతి అస్తిత్వ ఆత్మ గౌరవ ప్రతిక అని అన్నారు. అలాగేతెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం కూడా చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ సీనియర్ నాయకులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి దేవేందర్ రావు వేముల శ్రీనివాస్ గోపగాని తిరుపతి జంపయ్య చంద్రయ్య లింగారెడ్డి భాస్కర్ ప్రవీణ్ రామ్ రెడ్డి కుమార్ దేవాన్ రెడ్డి రమేష్ రాములు తిరుపతి సమ్మిరెడ్డి శ్యామల్ రెడ్డి రాణి రాజమ్మ , యూత్ నాయకులు, పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## సవితి తల్లి విగ్రహాన్నిప్రతిష్టించిన కాంగ్రెస్



**జహీరాబాద్, డిసెంబర్ 10 (మన వార్తా):** కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయంలో సవతి తల్లి విగ్రహాన్ని ప్రతింటించందని జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కాదని, కొత్త రూపురేఖలతో మరో విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంల్లో పాత తెలంగాణ తల్లి చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖల మార్పుతో కెసిఆర్ ఆనవాళ్ళు లేకుండా చేయాలి అనుకోవడం వారి మూర?త్వానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రతిష్టించిన విగ్రహం తెలంగాణ తల్లీ విగ్రహం కాదనీ, సవతి తల్లి విగ్రహమని అన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలి అనుకునేవారి ఆనవాళ్ళు లేకుండా పోతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ గుప్త, బిఆర్ఎస్ జహీరాబాద్ మండలం అధ్యక్షులు తట్టు నారాయణ, ఎస్సిసెల్ అధ్యక్షులు బండి మోహన్, పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్ అలీ, నాయకులు వెంకటేశం, నరేష్ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గుడాటిపల్లి నూతన గ్రామపంచాయతీకి గ్రామస్తుల అభ్యంతరం



**శంకరపట్నం:డిసెంబర్ 10 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** గుడాటిపల్లెను నూతన గ్రామపంచాయతీగా విభజించవద్దని గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. శంకరపట్నం మండలం మొలంగూర్ పరిధిలోని గుడాటిపల్లిలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మొలంగూర్ గ్రామంలోనే కొనసాగుతామని జనాభా తక్కువ ఉన్నందున అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయ సేకరణలో ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. నల్లవెంకయ్య పల్లెలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని అభిప్రాయాలను వెల్లడించినట్లు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం, ఎంపీవో ప్రభాకర్,ఆర్ ఐ బాలకిషన్, ఇంచార్జ్ కార్యదర్శి రాకేష్,రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంలో రాణించి దేశానికి గొప్ప గుర్తింపు తేవాలి



**-మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**మల్కాజ్గిరి నియోజకవర్గంలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం నివసించే గణేశ్ క్రీడా రంగంలో అద్భుత విజయాలు సాదించిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు 1.జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్: జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్న 2. రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ (2023): రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ ప్రదర్శించిన3. ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్: ఈ పోటీలో 3వ స్థానం సాధించిప్రతిభావంతుడిగా నిలిచిన4. రాష్ట్ర స్థాయి బాడీ లిఫ్టింగ్ (2022): రాష్ట్ర స్థాయిలో విశేషంగా నిలిచిన 5. బాడీ బిల్డింగ్ –రాష్ట్ర స్థాయి (2024): బాడీ బిల్డింగ్‌లో రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని గుర్తింపు పొందిన 6. మిస్టర్ ఇండియా సెలక్షన్ (2వ స్థానం): దేశవ్యాప్తంగా నిర్వహించిన మిస్టర్ ఇండియా పోటీలో 2వ స్థానాన్ని గెలుచుకుని ప్రతిభను చాటుకున్నా గణేష్ ను ఎమ్మెల్యే సత్కరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ. యువత క్రీడారంగంలో రాణించి దేశానికి గొప్ప గుర్తింపు తేవాలని, తన తండ్రి 80 సంవత్సరాలవయస్సులో కూడా జాతీయ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని పతకాలు సాదించి క్రీడలకు వయసుతో సంబంధం లేదని నిరూపిస్తారని, ఆయన స్ఫూర్తి తోనే ప్రతి సంవత్సరం తన విద్యా సంస్థలలో రెండు కోట్ల స్కాలర్షిప్లు క్రీడాకారుల కోసం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి,మహేష్ మణికంఠ పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొన్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్



**వేములవాడ, డిసెంబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఎస్పీ కుటుంబ సభ్యులతో రాజన్న కోడె మొక్కు చెల్లించుకున్న అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అర్చకులు కళ్యాణమండపంలో వేదోక్త ఆశీర్వదించి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నోగూరి నరేందర్, ప్రోటోకాల్ ఇంచార్జ్ సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి స్థానిక ఎస్ ఐ అంజయ్య ఉన్నారు.

## రాజన్న ఆలయంలో నేటినుండి గీతజయంతి ఉత్సవాలు



**వేములవాడ, డిసెంబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుండి మూడు రోజులపాటు గీతా జయంతి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉదయం అద్దాల మండపంలో స్వస్తి పుణ్యహావాచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ప్రతిరోజు శ్రీ స్వామివారికి మాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలను అర్చకులు వేదమంత్రాలతో నిర్వహిస్తారు. నాగిరెడ్డి మండపంలో సంస్కృత పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే భగవద్గీత పఠనం,ఈ సందర్భంగా మూడు రోజులు స్వామివారికి భక్తుల అభిషేకాలు ఉదయం 8 నుండి చేయబడును.

## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి



**–అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి...**

**హనమకొండ జిల్లా డిసెంబర్ 10(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని అదనపుకలెక్టర్ వెంకటరెడ్డి రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 210 గ్రామ పంచాయతీలు, 1986 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1986 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని,జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ లక్ష్మి రమాకాంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి ఇ. వి. శ్రీనివాస్ రావు, నేహాల్, బి.జె.పి. నిశాంత్, ఎం.ఐ.ఎం. ఫైజుల్లా , వైఎస్ఆర్ సిపి. రజినీకాంత్, టి.డి.పి కుసుమ శ్యామ్ సుందర్ సి.పి.ఎం. వెంకట్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల స్థాయి, గ్రామస్థాయి క్రీడల పోటీలు ప్రారంభం...



**సైదాపూర్:- డిసెంబర్ 10 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** సీఎం కప్ మండల స్థాయి, గ్రామ స్థాయి క్రీడా పోటీలను వెన్కేపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు ఈ సందర్భంగా దొంత సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకి చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ స్కూళ్లలో విశాలమైన ఆట స్థలాలు ఉన్నాయని, నిత్యం చదువులే కాకుండా విద్యార్థులకు శారీరక వ్యాయామము ఉండాలని ఆయన తెలిపారు. మంగళవారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండలం ప్రత్యేక అధికారిని భాగ్యలక్ష్మి , తహసిల్దార్ మంజుల, ఎంపీడీవో బి యాదగిరి ,ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి, పశు వైద్యుడు డాక్టర్ విజేందర్, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులతో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి



**–పోలాస నరేందర్ ,మాజీ సర్పంచ్..**

**వేములవాడ డిసెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ పట్టణ పరిధిలో గత ప్రభుత్వ అయాములో పలు అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యి,అనువారి కారణాల వలన మధ్యలో ఆగి,అసంపూర్తిగా నిర్మాణం జరిగియున్న పనులను పూర్తిస్థాయిలో నిర్మాణం జరిపించుటకు కృషి చేయాలని ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులుని కోరుచున్నాను.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం క్రీడాకారుల కొరకు వేములవాడ ఆర్.టి.సి. బస్ డిపో కు ఎదురుగా స్టేడియం నిర్మాణం కొరకు పనులను ప్రారంభించడం జరిగింది.అలాగే రాజన్న దైవ దర్శనం కొరకు విచ్చేయు భక్తులను మరియు పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని,వారి సౌకర్యార్థం ములవాగులో రెండవ బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టడం జరిగింది.అంతే కాకుండా ఇండ్లు లేని నీరు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని,పేదలకు ఇండ్లు ఇచ్చుటకై డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని ఆర్.టి.సి.బస్ డిపో ప్రక్కన నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది.కనుక అసంపూర్తిగా నిర్మాణం జరిగి ఉన్న స్టేడియం కు,మూలవాగులో అసంపూర్తిగా నిర్మాణం జరిగి ఉన్న రెండవ బ్రిడ్జికి మరియు నిరు పెదల కొరకు నిర్మించిన ఇండ్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నందున ,పూర్తి స్థాయిలో నిర్మాణం జరుగుటకు తగిన కృషి చేయాలని,నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించి ,అట్టి పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలాగా చేయగలరని గౌరవ ఎమ్మెల్యేని కోరుచున్నాను.వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా,మరొక ముఖ్య విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చునది ఏమనగా,జగిత్యాల బస్టాండ్ వైపున ఉన్న రాజన్న ఆలయ చెరువు కట్టకు సిమెంట్ ఇటుకలతో గోడను నిర్మించారు.నిర్మించిన గోడకు ఆనుకొని మురికి కాలువ నిర్మించక పోవడం వలన,వర్షం నీరు,మురికి నీరు రోడ్డుపైనే నిలువడం వలన తార్ రోడ్డు చెడిపోవడవే కాకుండా,పాదచారులకు,వాహన దారులకు పలు ఇబ్బందులు కలుగు చున్న దృష్ట్యా, చెరువు కట్టను ఆనుకొని,చెరువుకు రక్షణ గొడగా నిర్మించిన గోడ ప్రక్కన మురికి కాలువ నిర్మాణం చేపట్టుటకు నిధులు మంజూరు చేయించి త్వరగా నిర్మాణం పనులు ప్రారంభం అయ్యేలాగ కృషి చేయగలరని ఎమ్మెల్యేని కోరుచున్నాను.



## అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు అఖిలపక్ష సమావేశం



**-వేములవాడలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..**

**-ప్రజాసంఘాల అభిప్రాయాన్ని స్థానిక ఎమ్మెల్యే వరిగణలోకి తీసుకోవాలి..**

**-అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ కమిటి..**

**వేములవాడ డిసెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ను మార్చాలని, అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి పై ఉన్న వివిధ అభిప్రాయాలను తొలగించాలని అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించుకున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీ కరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సేకరించాలని వారు కోరుకున్నారు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని, ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచందు, గోలి మహేష్, దుమ్మ ఆనంద్, సంటి అంజిబాబు, గుండా థామస్, మూలే కిషోర్, బొడ్డు రాములు, జక్కుల యాదగిరి, జింక శ్రీధర్, సిరిగిరి శ్రీకాంత్, పిట్టల సతీష్, లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్ కుమార్, వంకయాల మహేశ్వర్, తాళ్లపల్లి నాగరాజ్, బొజ్జ చంద్రమోహన్, చర్ల రమేష్, చర్ల బాలు, ఆర్ ఎం వేణుగోపాల్, గుడిసె అరుణ్, కొల్లురి అమర్, జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 వ తేదీలోగా సీఎంఆర్ ఇవ్వాలి



**-రైస్ మిల్లర్లతో సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్..**

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ -10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ఈ నెల 15 వ తేదీలోగా పెండింగ్ సీఎంఆర్ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇవ్వడం, ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యానికి సంబంధించి బ్యాంక్ గ్యారంటీ అందజేయడంపై జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని కొందరు బాయిల్డ్, రా రైస్ మిల్లర్ల నుంచి గత ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇంకా పెండింగ్ ఉందని తెలిపారు. ఆయా రైస్ మిల్లర్లు ఈ నెల 15 వ తేదీలోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పెంచమని తెలిపారు. ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యాన్ని తమ మిల్లుల్లో దించుకున్న యజమానులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఏ రైస్ మిల్ యజమాని ఎంత ఇవ్వాలో అధికారులు తెలిపారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం



**వేములవాడ డిసెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

మంగళవారం రోజున వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ 11 వ వార్డు ఇంచార్జ్ పీర్ మహ్మద్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించడం సన్మానించడం జరిగింది మార్కెట్ కమిటీ అధ్యక్షులు రండి రాజు, వైస్ చైర్మన్ కనికర రాకేష్ డైరెక్టర్లు దైత కుమార్, వస్తాది కృష్ణ రాగిరి నాగరాజు, సాబీర్, చెరుకు శంకర్, సల్మాన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోయినేని శ్రీనివాస్, తోట రాజు, వలి, కోయినేని బాలయ్య, పోతుగంటి వెంకన్న తదితరులు ఉన్నారు.

## గురుకులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...



**మేడ్చల్ జిల్లా డిసెంబర్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : ఘట్కేసర్ గురుకుల పాఠశాలకు రూ.కోటిన్నర కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో నియోజకవర్గానికి కేటాయించిన 10 కోట్ల నిధులలో భాగంగా ఘట్కేసర్ మండలం లోని గురుకుల పాఠశాలలో మరమ్మత్తులకు 1.50 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జ్ ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు.ఎమ్మెల్సీ చీఫ్ విప్ పత్నం మహేందర్ రెడ్డి, తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్,ఘటకేసర్ మున్సిపాలిటీ చైర్మన్ పావని యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు...




**-ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత...**

**ఇల్లంతకుంట డిసెంబర్: 10 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఆశ వర్కర్లు మంగళవారం రోజున హైదరాబాదు లో తల పెట్టిన ఆశ వర్కర్ల ధర్నా పిలుపులో భాగంగా మండలం నుండి వెళ్తున్న ఆశ వర్కర్లను ఎక్కడికి అక్కడ పోలీసులు నిర్బంధించి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ప్రజా స్వామ్య బద్ధంగా ఆశా వర్కర్ల హక్కుల సాధనకై వారి సమస్యలు నెరవేర్చాలని సిఐటియుగా నిలబడ్డ నాయకులను నిరసన తెలియజేసే హక్కును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాస్తూ మాది ప్రజా పాలన చెప్పుకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు ముందస్తులతో నిర్బంధి తలపించేలా వ్యవహరిస్తుంది.ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ఆరోగ్య తెలంగాణ కోసం వైద్య ఆరోగ్య శాఖలో అహర్నిశలు కష్టపడి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశాలకు సంవత్సర కాలంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లు,సిఐటియు నాయకులను అక్రమంగా ముందస్తుగా అర్ధరాత్రి అరెస్టులు చేసే నిర్బందించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.కరోనా సందర్భంలో రక్త సంబంధికులు కూడా పట్టించుకోని వారికి ఆశా వర్కర్లు అన్ని తామై కరోనా వారియర్స్ గా ముందుండి అనేక మంది ప్రజల ప్రాణాలను కాపాడారని ఆ సందర్భంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డబ్ల్యూహెచ్ఓ ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గ్లోబల్ హెల్త్ లీడర్స్ గా ప్రకటించింది.కానీ ఈ ప్రభుత్వాలు మాత్రం వారి సేవలను గుర్తించడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు.23 మంది ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చెయ్యటం జరిగింది.ఇంక 21 మంది ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆశ వర్కర్లు చేస్తున్న సేవలను గుర్తించి ఎన్నికల సందర్భంగా వారికి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే విధంగా వెంటనే సంబంధిత శాఖ మంత్రులు,అధికారులతో మాట్లాడి ఆశా వర్కర్ల సమస్యలు,డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆశా వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని మండల అధ్యక్షురాలు సొల్లు శాంత,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మంద అనిల్,ఆశావర్కర్ల యూనియన్ మండల ఉపాధ్యక్షులు కట్కూరి కస్తూరి నాయకురాలు గొర్రె లక్ష్మి,పద్మ,మల్లమరి రేణుక,మమత,రేణుక,భారతి,లావణ్య,సీఐటీయూ నాయకులు అబ్బసాని రవి,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఫీజు మీద ఉన్న ఆశ విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పే దాంట్లో లేరు..




**-ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా...**

**మేడ్చల్ మల్కాజ్గిరి డిసెంబర్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ ఔషపూర్ లో ఉన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో తల్లిదండ్రులకు సమాచారం లేకుండా విద్యార్థులను పోలీస్ స్టేషన్ పంపించేదానికి వ్యతిరేకంగా విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ. ఔషపూర్ లో ఉన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు, విద్యార్థులు కలిసి గొడవ పెట్టుకుంటే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా కళాశాల లెక్చరర్స్ హాస్టల్లో ఉన్న విద్యార్థులను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లిన దానికి వ్యతిరేకంగా తల్లిదండ్రులు మా విద్యార్థులను మాకు సమాచారం లేకుండా ఎలా పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్తారని ఆల్ఫోర్స్ విద్యా సంస్థ ముందు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గొడవతో దిగివచ్చిన కళాశాల యజమాన్యం పొరపాటు జరిగింది. భవిష్యత్తులో ఈ పొరపాటు జరగకుండా చూసుకుంటామని విద్యార్థి తల్లిదండ్రులకు క్షమాపణ అడిగారు. ఫీజు మీద ఉన్న ఆశ విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పే దాంట్లో లేరని ఆరోపించారు. చదువు తక్కువ ఫీజులు ఎక్కువ ఆల్ఫోర్స్ విద్యాసంస్థ విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి ఫీజుల దోపిడీ చేస్తుందని ఆరోపించారు. ఇంటర్మీడియట్ అధికారులు విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను గ్రహించి ఆల్ఫోర్స్ విద్యాసంస్థలపై కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు రోడ్డుపై బహిరంగంగా గొడవ పడుతున్న పట్టించుకోని యజమాన్యం... ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వచ్చినంక తర్వాత మా విద్యార్థులు క్రమశిక్షణ తప్పారని విద్యార్థి తల్లిదండ్రులు కళాశాల యజమాన్యంపై అగ్రహం వ్యక్తం చేశారు. పైన పటారం లోన లొటారం అన్నట్టు ఆల్ఫోర్స్ విద్యాసంస్థ వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, శివ, కిషోర్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి శ్రీ మాతా పోచమ్మ దేవాలయానికి మొదటి విడతగా 50,000 విరాళాన్ని అందించినఉప్పల వెంకటేష్



**డిసెంబర్ 10 మాన వార్త ప్రతినిధి**

తెలంగాణ మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి %డ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గత బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ మాతా పోచమ్మ దర్శించుకుని లినూతన దేవాలయ నిర్మాణానికి 1,51,000/విరాళంగా ఇస్తానని ప్రకటించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం అందులో రేపు ఆలయం భూమి పూజ సందర్భంగా 50,000/- వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్,హన్మ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహ,సత్యం, శ్రీనివాసులు, రాజశేఖర్,బాలస్వామి,రాజు, కిష్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రైస్ మిల్లులు




**హుజూర్ నగర్ డిసెంబర్ 10 మనవార్త**

హుజునగర్ రైస్ మిల్లులు నుండి విడుదలయ్యే బూడిద వలన పట్టణ ప్రజలకు ప్రయాణించే ప్రయాణికులకు గాల్లో నుండి బూడిద వల్ల కళ్ళు నిండిపోతున్నవి కళ్ళ మంటలతో రోడ్డు కనపడక ప్రతిరోజు ఒకటి రెండు ప్రమాదాలు గురయ్యే తున్నాయి రైస్ మిల్లులలోంచి వచ్చే బూడిద వల్ల త్వరగాకళ్ళు తొందరగా పాడైతున్నాయిరైస్ మిల్లు వాళ్ళ స్వార్థం కోసం పబ్లిక్ ఆరోగ్యంనీ విస్మరిస్తున్నారు. రైస్ మిల్లులకు వాళ్లకు అండర్ గ్రౌండ్లో వదలాల్సిన పొగని వాటర్ ని ప్యూరిఫై చేసి బయటికి వదలాల్సిన నీటిని ప్యూరిఫై చేయకుండా ప్రక్కగా ఉన్న కాలవలలకు వదులుతున్నారు పక్కనే బీసీ హాస్టల్ కూడా ఉంది.ప్రతి రోజు బూడిదతో భోజనం తింటుంరు. విద్యార్థి వాళ్ల పరిస్థితి ఎలా ఉంది. తొందరలో కాలుష్యన్న ఢిల్లీ లాగా భవిష్యత్తులో హుజూర్ నగర్ కూడా అలాంటి పరిస్థితి వచ్చే విధంగా ఉంది. రైతులు ఒడ్లు కొనాలంటే ఒక రోజులో సిండికేట్ అయి రేటు తగ్గించే రైస్ మిల్లు ఓనర్లు పబ్లిక్ ఆరోగ్య ని పట్టించుకోవట్లేదు.రైస్ మిల్లర్లకి బూడిద రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరుచున్న విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకురి లీలావతి డిమాండ్ చేస్తున్నాను.నేను చెప్పింది అబద్ధమని మీకు అనిపిస్తే.ఒక్కసారి మీ కారు దిగి మిర్యాలగూడెం రోడ్డు లేదా కోదాడ రోడ్డు ఒక్కరోజు టూ వీలర్ మేన గోపాలపురం దాకా వచ్చి చూడండి మీకే అర్థమవుతుంది.

## మహమ్మదాబాద్ మండల స్థాయి సీఎం 'ఎస్ కప్ పోటీలు



**మహమ్మదాబాద్. డిసెంబర్ 10. మన వార్త ప్రతినిధి :**

మహమ్మదాబాద్ మండల స్థాయి సీఎం కప్పు పోటీలను జెడ్పిహెచ్ఎస్ (బాయ్స్ ) మహమ్మదాబాద్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర మహమ్మదాబాద్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మహమ్మదాబాద్ మండల తహసిల్దార్ తిరుపతయ్య , మండల విద్యాధికారి రాజు నాయక్ పోటీలను ప్రారంభించడం జరిగింది. పోటీలను ప్రారంభిస్తున్న తహసిల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,దేహదారుడ్యా న్ని కలగజేస్తాయని తెలియజేయడం జరిగింది. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను మండల విద్యాధికారి రాజు నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నంచర్ల ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్లా మహ్మదాబాద్ బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుజాత,రామ్ చందర్ తిరుపతమ్మ ఆర్ టి యు టీఎస్ మహ్మదాబాద్ జనరల్ సెక్రెటరీ పి శ్రీనివాస్ , యూటీఎఫ్ ప్రెసిడెంట్ వెంకటయ్య , పాఠశాల ఉపాధ్యాయ బృందం,శ్రీకాంత్,సత్యనారాయణ, బాబా పాల్గొని పోటీలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్




**శంకరపట్నం:డిసెంబర్ 10 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల ఆశా కార్యకర్తలు హైదరాబాద్ లోని కమిషనరేట్ ముట్టడికి తరలి వెళ్లకుండా మంగళవారం ఉదయం కేశవపట్నం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ కార్యకర్తల వేతనాలు ప్రస్తుతం 9వేలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారంలోకి రాగానే 18వేల రూపాయల వేతనంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్,ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న వారిని అరెస్టు చేయడం విడ్డూరం అన్నారు. ఆరెస్టు అయిన వారిలో జాహేదా,సుజాత,లలిత, లత,7గురు ఉన్నారు.

# చింతలపల్లి లో ఓపెన్ జిమ్ పనులు పూర్తి....



**-బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి చిరంజీవి ఆధ్వర్యంలో....**

**పనులు పూర్తి.ఎల్కతుర్తి డిసెంబర్10( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్)**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ నిధుల నుండి ఎల్కతుర్తి మండలం లోని చింతలపల్లి గ్రామానికి మంజూరు చేసిన ఓపెన్ జిమ్ ఈరోజు నుండి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగింది.అడిగిన వెంటనే మా గ్రామానికి ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరు చేసినందుకు మా చింతలపల్లి గ్రామ ప్రజల పక్షాన కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి




**-జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి పాపిరెడ్డి..**

**మహబూబ్ నగర్. డిసెంబర్ 10. మన వార్త ప్రతినిధి** : తప్పులు చేసి జైలులో గడుపుతున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బీ పాపిరెడ్డి సూచించారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా జైలులో ఖైదీలకు మానవ హక్కుల పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఖైదీలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఖైదీలను ఉద్దేశించి జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి పాపిరెడ్డి మాట్లాడుతూ జైలు జీవితాన్ని గడుపుతున్న ఖైదీలు నేరాలు చేయకుండా సమాజంలో గౌరవాన్ని పెంచుకోవాలని సూచించారు. జైలు నుండి విడుదల అయ్యాక తప్పుల మీద తప్పులు చేయకుండా కుటుంబంతో మంచి జీవితాన్ని గడపాలని సూచించారు. రాజ్యాంగంలో కల్పించిన మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగడంతోపాటు జైలులో అందిస్తున్న ఉపాధి శిక్షణ పొందాలని, తద్వారా జైలు నుండి బయటకు వెళ్లాక స్వయం ఉపాధి తో బతకవచ్చని సూచించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా బెయిల్ ఇప్పించేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘుపతి, సభ్యులు మల్లారెడ్డి, ప్యార లీగల్ వాలంటరీలు పి.యాదయ్య, నాగభూషణం, రాజసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను మార్చాలనుకునేది మూర్ఖులే




**-తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం ముమ్మాటికి తెలంగాణ అస్తిత్వంపై దాడే..**

**-యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఇన్చార్జి జెట్టి రాజేందర్...**

**-బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం..**

**హనుమకొండ జిల్లా కె.యు క్యాంపస్ డిసెంబర్ 10(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్)**: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా కాంగ్రెస్ ప్రభుత్వం అతి పెద్ద కుట్ర పన్నిందని అందుకు తార్కాణమే బతుకమ్మను తెలంగాణ తల్లి నుండి వేరు చేయడం అని బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జి జెట్టి రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ సచివాలయ ఆవరణలో కాంగ్రెస్ తల్లి విగ్రహం మాదిరిగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించి అపచారం చేసిందని అందుకు పరిహారంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ పిలుపు మేరకు క్యాంపస్ మొదటి గేటు వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి విద్యార్థి నాయకులు క్షీరాభిషేకం చేసారు. అనంతరం రాష్ట్ర విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు డా. పాలమాకుల కొమురయ్య, యూనివర్సిటీ బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ డా. అరూరి రంజిత్ లు మాట్లాడుతు బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ ఆస్తిత్వంపై జరుగుతున్న దాడికి పరాకాష్ట. యావత్ జాతిని జాగృత పరిచిన తెలంగాణ తల్లి ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించినది కాదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆస్తిత్వానికి చిహ్నాలైన బతుకమ్మను, బతుకమ్మ చీరలను, బతుకమ్మ ఆటపాటలను చెరిపి, రానున్న రోజుల్లో తెలంగాణను మాయం చేసే కుట్రలకు తెగబడుతున్నదని వారు మండిపడ్డారు.ఆలిని మార్చిన దుర్మార్గులు ఉంటారు కానీ, తల్లిని మార్చిన మూరు?లు ప్రపంచంలో ఎక్కడా లేరు. ఉద్యమ సమయంలో వేల కొద్ది తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరురా ఏర్పాటు చేశారు. ఎవరు అభ్యంతరం చెప్పారని తెలంగాణ తల్లి రూపాన్ని మార్చారు ప్రభుత్వాలు మారినప్పుడల్లా తలరాతలు మారాలే తప్ప తల్లులను మార్చడం అతి పెద్ద తప్పు. ప్రభుత్వం మారితే తెలుగు తల్లి మారిందా కాంగ్రెస్ నుంచి బీజేపీ వస్తే భరతమాత మారిందా.అని ప్రభుత్వాన్ని నిలదీసారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బిఆర్ఎస్వి నాయకులు పిన్నింటి విజయ్ కుమార్, రత్నం అశోక్, రోహిత్, విష్ణు, కాంక్షిత్, రాకేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్



**మహబూబ్ నగర్. డిసెంబర్ 10. మన వార్త ప్రతినిధి :**

వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేశారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%o% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఇన్స్పెక్టర్ కి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ మరియు పరదర్శక ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తెలిపారు.

# రోడ్లు భవనాల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణా రెడ్డి



**ఇల్లంతకుంట డిసెంబర్: 10 (మనవార్త ప్రతినిధి బొంగుని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో పలు రోడ్లను అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నీ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి వుట్కూరి వెంకట రమణా రెడ్డి,మంగళవారం హైదరాబాదు లో మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం మానకొండూరు నియోజకవర్గం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో మండలం లోని పలు రోడ్లను అభివృద్ధి పరిచేందుకు నిధులను కేటాయించాలని కోరగా త్వరలోనే ఇల్లంతకుంట నుండి వెంకట్రావ్ పల్లే మీదుగా సిదిపేట బీటి రోడ్డు ను పూర్తి చేస్తామని మంత్రి గారు హామి ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు మండల ప్రజల పక్షాన గ్రామ ప్రజల పక్షాన మాజీ ఎంపిపి వుట్కూరి వెంకట రమణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య




**హనుమకొండ జిల్లా డిసెంబర్ 10(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాములలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు( ఈవీఎంలు) భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు భద్రత ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల భద్రత నిర్వహణకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూముల భద్రత చర్యలలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. భద్రపరిచిన ఈవీఎంలను గురించిన వివరాలను కలెక్టర్ అడిగి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత చర్యలు పటిష్టంగా ఉండాలని, నిరంతరం సీసీ కెమెరాలు నిఘాలో పర్యవేక్షణ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు ఉండదు



**జహీరాబాద్, డిసెంబర్ 10 (మన వార్తా):** ఈ రోజు 11డిసెంబర్ బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జహీరాబాద్ పట్టణ విద్యుత్తు అదనపు అసిస్టెంట్ ఇంజనీరు ఎస్ నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపారు. అల్లీపూర్ లో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ లో 11 కెవి ఫీడర్ మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు. ఆదర్శనగర్ కాలనీ, దత్తగిరి కాలనీ, అల్లిపూర్, కాంతారెడ్డి కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ లలో విద్యుత్తు ఉండదన్నారు.

# ఆశా వర్కర్లకు లెప్రసీ,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను ఇవ్వాలి



**-సయ్యద్ రన్ మియా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 10 మనోవర్త**

హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలంలో ఆశ వర్కర్లకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి మఠంపల్లి.ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించిన అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిహెచ్సి డాక్టర్ సుధాకర్ నాయక్.వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆ సందర్భంగా సయ్యద్ రన్ మియా.మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో చేసిన సర్వేల పైసలు ఇవ్వకుంటే ఇప్పుడు చేయాల్సిన లెప్రసి సర్వేచేయమని చెప్పడం జరిగిందన్నారు.ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గత 20 సంవత్సరాల నుండి ఆశలు ఎన్ హెచ్ ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారు.కరోనా లాంటి మహమ్మారి కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను నేటికీ గుర్తించడం లేదు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి, లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేసి, నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం




**డిసెంబర్ 10 మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఈరోజు షిఫ్రా ఫాతిమా డాక్టర్ ఆఫ్ ఎండి సోఫీ పుత్రిక అన్న ప్రసన కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిడిపిఓ భాగ్యమ్మ. సూపర్వైజర్ లక్ష్మి. పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 6 నెలలు దాటిన పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించి తల్లులకు 6 నెలల వరకు కేవలం తల్లిపాలు 6 నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధహారము మొదలు పెట్టవలనని తల్లి రోజు ఆహారంలో ఆకుకూరలు.కూరగాయలు.పండ్లు. గుడ్లు. పాలు. గింజ ధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అలివేల. పిల్లలు వారి తల్లిదండ్రులు సుభాష్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న 134 వర్ధంతి



**గండీడ్. డిసెంబర్ 10. ( మన వార్త ప్రతినిధి)**

గండీడ్ మండలం లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పోరాట యోధుడు, తెలంగాణ ప్రజా వీరుడు పండుగల సాయన్న ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిజాం నిరంకుశ పాలనలో పేద వర్గాల పక్షాన పోరాటం చేసి భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పెట్టుబడిదారీ ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలు పట్టెడన్నం కోసం పరితపిస్తున్న రోజులలో ఊరురా కందురల పేరుతో ఉత్సవాలను నిర్వహించి భోజనాలను పెట్టించి పండగ వాతావరణాన్ని నెలకొల్పి పేదల ఆకలిని తీర్చిన మహానుభావుడు పండుగల సాయన్న, అదేవిధంగా ఆ కాలంలోనే ప్రజలు కూడు, గూడు, గుడ్డ కొరకు ఇబ్బంది పడుతున్న రోజులలో సామూహిక వివాహాలు నిర్వహించి ప్రజలలో సామాజిక చైతన్యాన్ని నింపిన సామాజిక ఉద్యమకారుడు పండుగల సాయన్న ని స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది కావున ఆయన పోరాట సామజిక స్ఫూర్తితో ప్రజలు ముందుకెళ్లాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ఏవి రాములు గిరమోని శ్రీనివాసులు మహబూబ్నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ రిటైర్డ్ టీచర్ గిరమోని ఆంజనేయులు నాయకులు బంటు ఆంజనేయులు కోస్గి వెంకటేష్ బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి బిజెపి మండల సెక్రెటరీ కుడుముల రాజు గోపాల్ బీజేవైఎం మండల అధ్యక్షుడు టైగర్ రవీందర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య గిరమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


# మానవ హక్కుల రక్షణనే మనుషుల ఆత్మగౌరవం



**హుజూర్ నగర్ డిసెంబర్ 10 మానవార్త**

హుజూర్ నగర్ లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్ లు అన్నారు. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం కానీ అవి అనేక సందర్భాలలో ఉల్లంఘనలకు గురవుతున్నాయని కులం ఆధారంగా మనుషులపై వివక్షత చూపడం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగిందన్నారు. బాలికలు, స్త్రీలు మరియు వృద్ధులపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల జైల్లో కూడా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారిని మరుగుదొడ్లు శుభ్రం చేయించడం మరియు నీటి ట్యాంకులను కడిగించడం వంటి విషయాలను భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా తప్పు పట్టిందన్నారు. కాలం చెల్లిన చీకటి చట్టాలను, సెక్షన్లను రద్దు చేయాలని, భారత్ లో మానవ హక్కుల కమిషన్ ను మరింత బలోపేతం చేయాలనీ అంతేకాకుండా అన్ని విషయాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పందిరి యల్లారెడ్డి, సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. డిసెంబర్.10. మన వార్త ప్రతినిధి :**

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని రోజులు క్రితం మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బిఈడి కళాశాల ను సందర్శించిన ఆయన విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల లో తాగునీటి సమస్య ఉందని, చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి, కళాశాలలో కనీస మౌళిక సదుపాయాలు అన్ని కల్పిస్తానని విద్యార్థులకు హామి ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ సహకారంతో, కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్ పర్యవేక్షణలో మహబూబ్ నగర్ బిఇడి కళాశాల ఆవరణలో విద్యార్థి విద్యార్థినులకు నీటి కొరతను తీర్చేందుకు కొత్త బోర్ ను మంగళవారం వేయడం జరిగినది. విజయవంతంగా బోరు పడడం తో బిఇడీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కి కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్, విద్యార్థులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం..



**జమ్మికుంట, డిసెంబర్ 10( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించడానికి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ వి నాయకులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గెలు శ్రీనివాస్ యాదవ్ సూచనలు మేరకు జమ్మికుంట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద బిఅర్ఎస్ వి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సిగ్గుచేటని, కవులు కళాకారులు ముఖ్యమంత్రి కూర్చొని ఒక విగ్రహానికి దిశా నిర్దేశం చేయాలి కానీ,ఇష్టం వచ్చినట్లు విగ్రహాన్ని మార్చడం ద్వారా తెలంగాణ ప్రజల మనస్సాక్షిని దెబ్బతీసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లినే మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నిర్వీరియం చేసే దిశగా పాలన కొనసాగిస్తూ లక్షల మంది ఆడపడుచులను అగ్రగామిలో నిలిచాలని ఆలోచనతో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో బీదరికానికి నిదర్శనంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చేదిద్దడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఆడపడుచులకు అత్యంత కీలకమైన పండుగ బతుకమ్మ పండుగ అలాంటి బతుకమ్మను బతుకమ్మ చిహ్నాన్ని లేకుండా చేయడం పట్ల ప్రభుత్వానికి మహిళలపై ఉన్న చిన్న చూపుకి నిదర్శనంగా భావించాలి తల్లిని కొలిచే విధంగా ఉండాలి అంతేగాని దయనీయస్థితిలో తల్లి విగ్రహం ఉండడం పట్ల యావత్ సమాజం సిగ్గుతో తలదించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని,జావాజీ అనిల్ వొల్లాల శ్రీకాంత్, కెన్ని ,చింతల కౌశిక్, కాట్రేవుల అజయ్, పాతకాల అజయ్, ప్రవీణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరకాల నియోజకవర్గ ప్రజలులి



**డిసెంబర్ 10, హనుమకొండ జిల్లా,పరకాల మండలం, (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

బహుజనవాదమే తన ఊపిరిగా బ్రతుకుతూ,అనునిత్యం పేద ప్రజల శ్రేయస్సు కోసం,బహుజన వాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో కుటుంబాన్ని సైతం వదిలి,గత 15 సంవత్సరాలుగా బీఎస్పీ పార్టీలో పనిచేస్తూ అహర్నిశలు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ఈ రోజు పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న మన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి "శనిగరపు రాజు" హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇట్లాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో పెద్ద స్థాయికి వెళ్లి పేద ప్రజలకు సహాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పరకాల నియోజకవర్గం ప్రజలు హార్ధిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# సుజాతనగర్ మండల కేంద్రంలో సిసి రోడ్లు ఎం ఆర్ సి సెంటర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 10 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండల కేంద్రంలో సీసీ రోడ్లు ఏం.ఆర్.సి సెంటర్, సీతంపేట పంచాయితీ కార్యాలయం,పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన నిర్వహించిన కొత్తగూడెం శాసన సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,అధికారులు తహసిల్దార్,ఎంపీడీవో,పీ ఆర్, డి ఈ,ఏ ఈ, ఎంపీడీవో, ఎలక్ట్రిసిటీ,వ్యవసాయశాఖ, ఎంఇఓ, డి డబ్ల్యు డి ఈ,శాఖల ఎస్ఐ మాలోత్ రమాదేవి అధికారులు,సిపిఐ,కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షిస్తేనే హక్కులకు రక్షణబి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**జగిత్యాల, డిసెంబర్ 10 (మన వార్త ప్రతినిధి సాకేత)**

భారత రాజ్యాంగాన్ని రక్షిస్తేనే మన హక్కులకు రక్షణ ఉంటుందని జాతీయ సమాచార కమీషన్ రిటైర్డ్ కమిషనర్, జాతీయ విద్యావేత్త మాడభూషి శ్రీధర్ అన్నారు. జగిత్యాల జిల్లా చల్ గల్ ప్రాంతంలోని శ్రీ లక్ష్మీ నరింహ ఫంక్షన్ హాల్ లో మంగళ వారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.జి. వో) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తో పాటు మాడభూసి శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ మానవులకు సహజ హక్కులే ఎక్కువగా ఉంటాయన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టపరమైన హక్కులు వచ్చాయని వివరించారు. హక్కులు అడిగితే వస్తాయి తప్పా మౌనంగా ఉంటే ఏ హక్కు దరిచేరదు అని వివరించారు. మానవులలో ప్రశ్నించే తత్వం పెరుగాలని, జవాబు అడిగితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. యావత్ ప్రపంచంలో హక్కులను అడిగి పొందే హక్కు కేవలం భారత దేశంలోనే ఉందని వివరించారు. అది కూడా భారత రాజ్యాంగ పరంగా వచ్చిందన్నారు. సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు ఐల్నేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు, నిర్మాణం, సంస్థ సేవలు, ఇప్పటివరకు సంస్థ అభివృద్ధి చెందిన తీరు, అనతికాలంలోనే సాధించిన విజయాలను వివరించారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు నేషనల్ హుమాన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.జి.ఓ.) ను విస్తరించ నున్నట్లు ఆయన తెలిపారు. వాఖ్యతగా హరి శంకర్ వ్యవహరించారు. సభాధ్యక్షులు అయిన జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం మాట్లాడుతూ సంస్థ చేసిన సేవలు, సాధించిన విజయాలను వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. లక్ష్మారెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ చట్టాలు – హక్కులు, వాటిని సాధించే విధానాలను వివరించారు. సీనియర్ జర్నలిస్ట్, హక్కుల ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కుల కార్యకర్తగా ఎదిగి ప్రశించినప్పుడే మన చట్టపరమైన హక్కులను సాధించుకోగలమని తెలిపారు. శ్రీనివాస్ రావు స్థాపించిన ఈ సంస్థ జాతీయ స్థాయిలో ఎదిగి, హక్కుల సాధనలో, సమాజసేవలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాక్షించారు. ఈ సంస్థ నిర్వాహకులు, తాను ఈ మధ్య కాలంలో సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. లక్ష్మా రెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి, సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల సందీప్, కార్యదర్శి నాగరాజు, సేర్ప్ ఎ.ఓ. శ్రీనివాస రావు, లంక దాసరి శ్రీనివాస్, రమేష్, అస్ఘర్ ఖాన్, గౌరిషెట్టి చంద్ర శేఖర్, హరిశంకర్, అప్పం చిన్నారెడ్డి, కొక్కుల ప్రభాకర్, ప్రశాంత్ రావు, కాసారాపు శంకర్ గౌడ్, డా. నక్క రాజు, గడ్డం శ్రీనివాస్త దితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడ పోటీలు ప్రారంభం



**శంకరపట్నం:డిసెంబర్ 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ నాగార్జున ప్రారంభించారు. మంగళవారం అమ్మాయిలకు సంబంధించిన క్రీడ పోటీలు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు. బుధవారం అబ్బాయిలకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీనారాయణ,సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి, పాఠశాల హెచ్ఎం సుభాష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్చడంపై యావత్ తెలంగాణ ప్రజానీకం మండిపడుతుంది



**డిసెంబర్ 10 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ తల్లి విగ్రహం రూపరిక మార్చడానికి నిరసిస్తూ కల్వకుర్తి మున్సిపల్ పరిదిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీ ర్యాలీ పాలమూరు చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ నేతలు పాలభిషేకం చేశారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకుఅనుగుణంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే అందుకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చడం సరికాదన్నారు, ప్రస్తుతం ఏర్పాటు చేసిన విగ్రహం సాధారణ%శీ%గా ఉందన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్య ప్రకాష్, బొజి రెడ్డి, సైదులు గౌడ్, బావాండ్ల మధు, తహెర్ అలి, నూనె శ్రీను, పార్టీ మాజీ సర్పంచులు వెంకటయ్య గౌడ్, రాములు, పార్టీ నాయకులు మరోజు మధు, శ్రీధర్, మూర్తి, పడకంటి శివ, గోపాల్, ప్రదీప్, వెంకటేష్, ముక్రం, మహమూద్ అలీ, ఆర్షద్,తదితరులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడలు ప్రారంభం..



**జమ్మికుంట, డిసెంబర్ 10( మన వార్త ప్రతినిధి):**

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపిడివో బిమేష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్,తహసిల్దార్ రమేష్, ఎం ఇఓ హేమలత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా జెండాను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి విద్యార్థి క్రీడాకారుడుగా ఎదిగి జాతీయస్థాయిలో ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడలలో పాల్గొనడం వల్ల, దేహదారుఢ్య తోపాటు స్నేహభావం పెరుగుతుందని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్నటువంటి క్రీడాకారులు పరిచయాలు ఏర్పరచుకోవడం తో మెలకువలను నెమరు వేసుకోవడం జరుగుతుందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సదానందం,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,స్థానిక కౌన్సిలర్ రావికంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘం వెంకటాపుల్లయ్యకు జన్మదిన శుభాకాంక్షలు




**(బూర్గంవపాడ్ /మనవార్త, 10,డిసెంబర్, 24)**బుర్గంపహాడ్ మండలం మొరంపల్లిబంజర్ చేయూత ట్రస్ట్ సభ్యులు (ఆర్. టి. ఓ)అధికారి,సంఘం వెంకటాపుల్లయ్యకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేయూత ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ వెంకటాపుల్లయ్య సేవలను ప్రశాంసించారు. వారు చేసే సేవ కార్యక్రమాలకు చేయూత ట్రస్ట్ అండగా ఉంటుంది అని తెలిపారు. అనంతరం వెంకటాపుల్లయ్య మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హెల్మెట్ అందించి, హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది అని వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ సభ్యులు (కేవీసార్), గాదె నర్సిరెడ్డి, అఖిలహోటల్ శ్రీనివాస్, పుట్టి రాజేష్, శనగ మల్లేష్,బత్తుల రాంకొండారెడ్డి,బీజ్జం వెంకట్రామిరెడ్డి, కిషన్, బాలు, తదితరులు పాల్గొని వెంకటాపుల్లయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ..



**జమ్మికుంట, డిసెంబర్ 10( మన వార్త ప్రతినిధి):**
మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరిగిన పనులపై ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ తనిఖీ లో 20 గ్రామాలలో వచ్చిన నివేదికల ప్రకారం మండలం మొత్తం రూ 157184 రికవరీ వచ్చినట్లు, ఈ రికవరీ మొత్తం ఆయా సిబ్బంది నుండి రికవరీ చేసినట్లు జమ్మికుంట ఎంపీడీఓ బీమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీధర్, అసిస్టెంట్ పీ డి కృష్ణ, విజిలెన్స్ ఆఫీసర్ వేంకటేశ్వర రెడ్డి, ఎంపిడిఓ భీమేష్, ఎస్ ఆర్ పి సుశీల, ఇంచార్జి ఎపీఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 6 రోజుల షూట్ రూ. 10 కోట్ల బడ్జెట్ 'గేమ్ ఛేంజర్' సాంగ్ విశేషాలివీ



ఇప్పటికే 47ం మిలియన్ వ్యూస్ (తెలుగు, తమిళ్, హిందీ) సొంతం చేసుకుంది. 'మెలొడీ ఆఫ్ ది ఇయర్'గా నిలిచిన ఈ పాట చిత్రీకరణ విశేషాలు తాజాగా బయటకు వచ్చాయి. అవేంటంటే.. న్యూజిలాండ్‌లో 6 రోజుల పాటు షూటింగ్ జరిగింది. ఈ సాంగ్ కోసం ఇన్‌ఫ్రారెడ్ కెమెరా వినియోగించారు. దాదాపు రూ. 10 కోట్ల బడ్జెట్ తో పాటను చిత్రీకరించారని సమాచారం. తమన్ సంగీతం అందించగా తిరు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు. ఆలిమ్ హకీమ్.. రామ్ చరణ్ హెయిర్ స్టైల్ తీర్చిదిద్దారు. మనీష్ మల్హోత్ర ఫ్యాషన్ డిజైనర్‌గా పని చేశారు. తెలుగులో రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని కార్తిక్, శ్రేయా ఘోషల్ ఆలపించారు. మరోవైపు, చిత్రీకరణకు సంబంధించిన పలు దృశ్యాలను రామ్‌చరణ్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన పొలిటికల్ యాక్షన్ మూవీ ఇది. కియారా అద్వాణీ హీరోయిన్. శ్రీకాంత్, అంజలి, నవీన్‌చంద్ర, ఎస్.జె. సూర్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2025 సంక్రాంతిని పురస్కరించుకుని జనవరి 10న సినిమాని విడుదల చేయనున్నారు. మరో 30 రోజుల్లో గేమ్ ఛేంజర్ రాబోతున్నాడంటూ చిత్ర బృందం తాజాగా కొత్త పోస్టర్ విడుదల చేసింది. విదేశంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుకోనున్న తొలి భారతీయ చిత్రంగా 'గేమ్ ఛేంజర్' నిలవనుంది. యు.ఎస్.ఎ. (కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, టెక్సాస్)లో ఈ నెల 21 ఈవెంట్‌ను నిర్వహించనున్నట్టు చిత్ర బృందం కొన్ని రోజుల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసిన ఎస్.జె. సూర్య 'బొమ్మ అదిరిపోయింది' అంటూ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు.

## బెస్ట్ కమ్యూనిటీ శానిటరీ అవార్డుకు ఎంపికైన మొరంపల్లిబంజర గ్రామ పంచాయితీ



**(బుర్గంపహాడ్ /మనవార్త, 10డిసెంబర్ 24)** వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ ఎంపిక కావడంతో పంచాయతీ సిబ్బంది ఆనందం వ్యక్తపరిచారు. గ్రామపంచాయతీ సిబ్బంది చేసిన కష్టానికి ప్రతిఫలంగా ఈ అవార్డు అందుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని పంచాయతీ కార్యదర్శి భవాని, ఏపీవో విజయలక్ష్మి, ఎంపీడీవో జమలారెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి,పంచాయతీ సిబ్బంది పుట్టిరాజేష్ ను పలువురు అభినందించారు.

# రేషన్ బియ్యం పట్టివేత..



**జమ్మికుంట, డిసెంబర్ 10( మన వార్త ప్రతినిధి):**
అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం పట్టుకున్నట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్న సమయం లో విశ్వాసనీయ సమాచారం మేరకు జమ్మికుంట మండలం వేంకటేశ్వరపల్లి గ్రామ శివారులో బెండ బుడుగ జంగా కాలనీలో ఒక ప్లాస్టిక్ దేరా నందు సుల్తానాబాద్ మార్కండేయ కాలనీ చెందిన చింతల రామస్వామి( 53 )23.50 క్వింటాళ్ల రేషన్ బియ్యంను అక్రమంగా నిలవ చేసినందుకు అధికారులు పంచనామ నిర్వహించి, ప్రభుత్వం స్వాదినం చేసుకొని నింధితుడి పై కేసు నమోదు చేసినట్లు సిఐ స్పష్టం చేశారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ..



**జమ్మికుంట, డిసెంబర్ 10( మన వార్త ప్రతినిధి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందుతో కలిసి వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంటను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా ఫార్మసీ రూమ్, లేబర్ రూమ్,ల్యాబ్ లను పరిశీలించిఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి, అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని,లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, టి బీ నీక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలలో గ్రూప్ సమావేశం,కమ్యూనిటీ మీటింగ్, ఏ సి ఎఫ్ క్యాంప్ నిర్వహించి స్ఫుటుం శాంపిల్ సేకరించాలని ఆరోగ్యశాఖ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓడాక్టర్ చందు, సుపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ రాజేష్ వావిలాల,శ్యాం కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, సూపర్వైజర్ కుసుమకుమారి,ఫార్మసిస్ట్ శ్రీధర్, స్టాఫ్ నర్స్ సాయి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాక్సాఫీస్ దగ్గర "పుష్ప 2" వసూళ్ల సునామి..

# 5 రోజుల్లోనే 1000 కోట్లు




ఆ రెండు సినిమాల తరహాలో ఒక ఎగ్జైటింగ్ ఎండింగ్ పార్ట్ 1 కి లేకపోయినప్పటికీ పుష్ప 2పై నెలకొన్న హైప్ పూర్తిగా వేరే లెవెల్ అని చెప్పాలి. ఇలా పుష్ప 2 రిలీజ్ కి ముందే షూటింగ్ దశలో ఉన్నపుడే 1000 కోట్ల వసూళ్లు కొట్టే సినిమా అవుతుంది అని ముందే అంచనా వేశారు. అన్నట్లుగానే పుష్ప 2 .. రూ 1000 కోట్ల బిజినెస్ చేసి సంచలనం సృష్టించింది. కాగా ఈ క్రమంలోనే పుష్ప 2 కూడా రికార్డు వసూళ్లు సాధిస్తూ.. ఇపుడు కేవలం 5 రోజుల్లోనే ఓ భారీ రికార్డు అందుకుంది. కాగా డే 1 నుంచే ఇండియా వైడ్ గా ఉన్న అన్ని రికార్డులు తన పేరు మీదకి మార్చేసుకున్న పుష్పరాజ్ ఇపుడు 5 రోజుల్లోనే రూ. 900 కోట్లకి పైగా వసూళ్లు క్రాస్ చేసి వరల్డ్ వైడ్ గా కేవలం 6 రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్ లోకి చేరబోతున్న ఫాస్టెస్ట్ సినిమాగా రికార్డులు సెట్ చేస్తున్నాడు. మేకర్స్ చెబుతున్న దాని ప్రకారం పుష్ప ఈ 5 రోజుల్లోనే రూ. 922 కోట్లకి పైగా గ్రాస్‌ని కలెక్ట్ చేసిందట. కాగా వీటిలో ఒక్క యూఎస్ మార్కెట్ నుంచే 10 మిలియన్‌లకి పైగా వసూళ్లు అంటే రూ. 84 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకోగా మిగతా ఓవర్సీస్ దేశాల్లో కలిపి 9 మిలియన్ డాలర్స్ కి పైగా రాబట్టిందట. అంటే 76 కోట్లకి పైగా గ్రాస్ అందుకుంది పుష్ప 2. ఇలా కేవలం 5 రోజుల్లోనే పుష్ప ఒక్క ఓవర్సీస్ మార్కెట్ నుంచే దాదాపు రూ. 150 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకొని సంచలనం సృష్టించింది. ఇక హిందీ మార్కెట్ నుంచి ఈ 5 రోజుల్లో రూ. 339 కోట్ల నెట్ వసూళ్లు అందుకోవడం విశేషం. ఇలా ఇక్కడే దాదాపు 500 కోట్ల మేర గ్రాస్ వచ్చేసింది. ఇక మన తెలుగు సహా తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో కలిపి మిగతా మొత్తాన్ని రాబట్టింది పుష్ప 2. ఇలా మొత్తంగా పుష్ప రాజ్ వరల్డ్ వైడ్‌గా బీభత్సం సృష్టిస్తున్నాడని చెప్పొచ్చు. ఇక లాంగ్ రన్ లో పుష్ప రాజ్ హవా నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రంలో అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్నా రొమాన్స్ చేయగా యంగ్ బ్యూటీ శ్రీలీల స్పెషల్ సాంగ్‌తో ఒక ఊపు ఊపారు. పుష్ప 2 బ్లాక్ బస్టర్ నేపథ్యంలో ఈ సినిమాకు పార్ట్ 3ని కూడా మేకర్స్ తీసుకొస్తున్నారు. ఈ భారీ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మించగా.. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించారు.